GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 225 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 07-02-2025 | పేజీలు : 3

## రేవంత్‌కు వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రశంసలు

**టీ మీడియా, ఫిబ్రవరి 6,హైదరాబాద్**



రాష్ట్ర అభివృద్ధి దిశగా సమర్థమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిని వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రశంసించింది. రేవంత్ రెడ్డి సుదూరదృష్టిని, సమర్థమైన ఆలోచన విధానాన్ని, సమాజ హితం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా కొనియాడింది. ఈ మేరకు ముఖ్యమంత్రికి డబ్ల్యుఈఎఫ్ లేఖను రాసింది. ముఖ్యంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలు, నగర రవాణా వ్యవస్థను సులభతరం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే ప్రణాళికలు బాగున్నాయని పేర్కొంది. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించి, వృద్ధిని న్యాయబద్ధంగా ప్రజలందరికీ చేరువ చేయడం, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధిపై ఆయన అవలంబిస్తున్న స్పష్టమైన విధానాలను డబ్ల్యుఈఎఫ్ తన లేఖలో ప్రస్తావిస్తూ ప్రశంసించింది. రాబోయే పదేళ్లలో తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకనామిగా మారుతుందన్న రేవంత్ మాటలు డబ్ల్యుఈఎఫ్ సదస్సుకు హాజరైన పెట్టుబడుదారులకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొంది.

# బీసీ, ఎస్సీ వర్గీకరణపై...
# విస్తృత ప్రచారం



**10మంది ఎమ్మెల్యేలు దూరం**

**కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎల్పీ సమావేశానికి పార్టీ ఫిరాయించిన 10మంది ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం పార్టీ ఫిరాయింపుల అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉండటం, శాసనసభ కార్యదర్శి నుంచి నోటీసులు వచ్చిన నేపథ్యంలో వివాదాన్ని మరింత జఠిలం చేసుకోకుండా సీఎల్పీ సమావేశానికి హాజరుకావడం మంచిది కాదనే అభిప్రాయంతోనే దూరంగా ఉన్నట్లు సమాచారం.**

- **సీఎల్పీలో నిర్ణయం**
- **త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలనోటిఫికేషన్**

**టీ మీడియా, ఫిబ్రవరి 6,హైదరాబాద్ :**

బీసీ కులగణన సర్వే, ఎస్సీ కులాల వర్గీకరణ అంశాలను గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.. చారిత్రాత్మకంగా బీసీ కులాల గణన చేపట్టిన విషయాన్ని అన్నివర్గాల ప్రజలకు చేరాలని సూచించింది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇవాళ హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎల్పీ సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఇటీవల ప్రారంభించిన ప్రతిష్టాత్మక పథకాలు, నిర్ణయాలతో పాటు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యాచరణపై సీఎం దిశానిర్దేశం చేశారు.. అలాగే బీసీ, ఎస్సీ వర్గీకరణపై రెండు బహిరంగ సభలు పెట్టాలని నిర్ణయించింది. ఈ సభలకు రాహుల్ గాంధీ, ఖర్గేను ఆహ్వానించాలని సీఎల్పీ తీర్మానించింది. ఇక కులగణన సర్వే పై విపక్షాలు చేస్తున్న విమర్శలపై ధీటుగా స్పందించాలని రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు సూచించారు. త్వరలోనే స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ రానుందని కూడా ప్రస్తావించారు.. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.

## కిలోమీటర్ల మేర నడక



- **దారి పొడవునా మృతదేహాలు**
- **అమెరికా నుంచి తిరిగొచ్చిన**

**భారతీయుల దీనగాథలు**

**టి మీడియా, ఫిబ్రవరి 6, ఢిల్లీ:**

అమెరికా నుంచి భారత్‌కు వెనక్కి వచ్చిన వారి జీవితాలు వర్ణణాతీతంగా ఉన్నాయి. అమెరికా అని కలలు కంటూ, తమ కుటుంబాలకు మంచి జీవితం ఇద్దామనుకొని అక్కడికి వెళ్లిన వారి ఆశలు అడియాశలయ్యాయి. భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోయింది. ఈ క్రమంలో వారి దీనగాథలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి

### చిన్న బోటులో మెక్సికోకు

పంజాబ్‌కు చెందిన హర్వీందర్ సింగ్ కుటుంబం కోసం కొంత డబ్బు వెనక వేద్దామనుకున్నాడు. అమెరికాలో పని వీసా ఇప్పిస్తానని చెప్పిన ఏజెంట్‌కు రూ.42 లక్షలు ముట్టజెప్పాడు. తర్వాత వీసా రాలేదని చెప్పడం వల్ల కొందరు మధ్యవర్తుల ద్వారా దిల్లీ నుంచి ఖతార్, అక్కడి నుంచి బ్రెజిల్ చేరుకున్నాడు. తర్వాత పెరూలో విమానం ఎక్కిస్తానన్న మధ్యవర్తి అలాంటి ఏర్పాటు ఏదీ చేయలేదు. తర్వాత ట్యాక్సీల్లో కొలంబియా, పనామా తీసుకెళ్లారు. అక్కడి నుంచి నౌక ఎక్కిస్తామన్నారు. అదీ లేదు. 2 రోజులపాటు అక్రమ మార్గంలో తరలించిన తర్వాత ఒక చిన్నబోటులో మెక్సికో సరిహద్దుకు తీసుకెళ్లారు. 4 గంటలు ప్రయాణం తర్వాత బోటు తిరగబడి ఒకరు చనిపోయారని హర్వీందర్ సింగ్ చెప్పారు. చివరకు డంకీ మార్గంలో అమెరికాలో అడుగుపెట్టిన హర్వీందర్ ఇప్పుడు ట్రంప్ నిర్ణయంతో ఎక్కడి నుంచి వెళ్లాడో అక్కడికే చేరాడు.

### 45 కిలోమీటర్ల ప్రయాణం

పంజాబ్‌లోని దారాపుర్‌కు చెందిన సుఖ్‌పాల్ సింగ్‌ది కూడా హర్వీందర్ లాంటి దీనగాథే. 15 గంటలపాటు సముద్ర ప్రయాణం చేసి తర్వాత 45 కిలోమీటర్లు పర్వత ప్రాంతంలో ప్రయాణించాడు. మధ్యలో జరగరానిది ఏదైనా జరిగితే అంతే సంగతులు. బతుకుపై ఆశ వదులుకోక తప్పదని అన్నాడు. దారి వెంట ఎన్నో మృతదేహాలను చూసినట్లు సుఖ్‌పాల్ తెలిపాడు. మెక్సికో సరిహద్దు వద్ద తమను అరెస్టు చేసి 14 రోజులపాటు చీకటి గదుల్లో బంధించారని చెప్పాడు. అక్కడ వేలాది మంది పంజాబీ యువతది ఇదే దుస్థితి అని చెప్పాడు. అక్రమ మార్గాల్లో విదేశాలకు వెళ్లటం ఏమాత్రం శ్రేయస్కరం కాదని సుఖ్‌పాల్ తెలిపాడు.

### 11 రోజుల కస్టడీ

భారత్ తిరిగొచ్చిన 104 మంది అక్రమ వలసదారుల్లో జస్పాల్ సింగ్ ఒకరు. తనను అమెరికాలో పట్టుకున్న తర్వాత చేతులకు బేడీలు, కాళ్లకు గొలుసులు వేసి బంధించారని, అమృత్‌సర్ ఎయిర్‌పోర్టుకు వచ్చేవరకు అవి అలాగే ఉన్నాయని విలపిస్తూ తెలిపాడు. గురుదాస్‌పుర్‌కు చెందిన 36ఏళ్ల జస్‌పాల్ జనవరి 24న మెక్సికో సరిహద్దు దాటిన వెంటనే అమెరికా పెట్రోలింగ్ పార్టీకి దొరికిపోయాడు. 30 లక్షలు ఇస్తే అమెరికా పంపిస్తానంటూ మాయమాటలు చెప్పిన ఏజెంట్ మోసంచేసి బ్రెజిల్ గుండా తరలించాడు. 6 నెలలు బ్రెజిల్‌లో ఉండాల్సి వచ్చిందని జస్పాల్ చెప్పాడు. జస్పాల్‌ను అరెస్టు చేసిన అమెరికా పోలీసులు 11రోజులు కస్టడీలో ఉంచుకొని ఆ తర్వాత వెనక్కి పంపారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత అక్కడి యంత్రాంగం అక్రమ వలసదారులను గుర్తించే ప్రక్రియ మొదలుపెట్టింది. భారత్‌కు చెందిన 17వేల మందికి పైగా అక్రమంగా అమెరికాలో ఉంటున్నట్లు గుర్తించారు. ట్రంప్ సర్కార్ తొలి విడతలో సైనిక విమానంలో 104 మందిని బుధవారం వెనక్కి పంపింది. వారిలో పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, చండీగఢ్‌కు చెందినవారు ఉన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గాలి

- **బడులు తెరిచేనాటికి డీఎస్సీ పూర్తవ్వాలి**
- **కేబినెట్ భేటీ ముగిశాక మంత్రులతో సీఎం చర్చ**

**టీ మీడియా, ఫిబ్రవరి 6,అమరావతి:**



శాఖల పరంగా మంత్రుల పనితీరు మెరుగుపడాలని అందరు గేరు మార్చాలని సీఎం చంద్రబాబు చంద్రబాబు ఆదేశించారు. మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్ వివరాలను ఆయన మంత్రివర్గం సమావేశం అనంతరం చదివి వినిపించారు. దస్త్రాల క్లియరెన్స్?లో తాను 6వ స్థానంలో ఉన్నానని చంద్రబాబు తెలిపారు. క్యాబినెట్ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు కొద్దిసేపు మంత్రులతో మాట్లాడారు. మొదటి 6 నెలలు మంత్రుల పనితీరును అంతగా పట్టించుకోలేదన్న చంద్రబాబు ఇకపై ఎవరినీ ఉపేక్షించనని హెచ్చరించారు. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ఇక శాఖల వారిగా తీసుకోవచ్చని సీఎం స్పష్టం చేశారు.

### విద్యుత్ ఛార్జీలు తగ్గాలి

వివిధ పథకాల అమలుపై చేయిస్తున్న సర్వేల్లో సానుకూల స్పందన ఉందని సీఎం చెప్పారు. దావోస్ పర్యటన ఫలితం సానుకూలంగా ఉందని చంద్రబాబు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని ఆయన తేల్చి చెప్పారు. సమగ్ర పవర్ మేనేజ్మెంట్?తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదని తెలిపారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఎన్ని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలని సీఎం అన్నారు. పాఠశాలల పునప్రారంభంలోనే డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని ఆదేశించారు. పోలవరం నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణంపైనా కీలక చర్చ జరిగింది. తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాలు వచ్చే 3 నెలల్లో అమల్లోకి తీసుకొస్తున్నట్లు పునరుద్ఘాటింటారు. నామినేటడ్ పదవుల్లో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు 50 శాతం రిజర్వేషన్లను కులాల వారీగా సర్దుబాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు.

### మద్యం కమిషన్ పెంపు

వచ్చే 3 నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రులకు సీఎం సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలక బాధ్యత తీసుకుని ప్రచారం నిర్వహించాలన్నారు. ఏప్రిల్?లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. కేంద్రం ఇచ్చే 6 వేలకు రాష్ట్రం 14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్రంతోపాటు 3 విడతలుగా రాష్ట్రం ఆర్థిక సాయం ఇవ్వాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. మద్యం దుకాణాల యజమానులకు వచ్చే కమిషన్ 10.5 శాతం నుంచి 14 శాతానికి పెంచారు.

## తెల్లవారుజామున ఇంటి తలుపు తట్టిన అధికారి

- **చూసి షాక్ తిన్న విద్యార్థి**

**టీ మీడియా, ఫిబ్రవరి 6,యాదాద్రి భువనగిరి:**



వినూత్న ఆలోచనలు, కార్యక్రమాలతో జిల్లా పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు ఆ జిల్లా పాలనాధికారి. విద్యా విషయాల్లో ఆయన చొరవే వేరు. ఇప్పటికే ఆ అధికారి చాక్ పీస్ పట్టి పాఠాలు బోధించారు. గరిటే చేత పట్టి విద్యార్థులకు భోజనం వడ్డించారు. విద్యార్థులతో హాస్టల్లో రాత్రి బస చేస్తున్నాడు. తాజాగా తెల్లవారుజామున ఓ విద్యార్థి ఇంటి తలుపు తట్టిన ఆ అధికారి ఏం చేశారో.. తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా హనుమంతరావు వచ్చిన కొద్ది రోజుల్లోనే పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఆకస్మిక తనిఖీలతో జిల్లాయంత్రాంగంలో హల్చల్ చేస్తున్నారు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి చెందుతుందని నమ్మిన కలెక్టర్ హనుమంతరావు విద్యాశాఖపై దృష్టిని సారించారు. ఇందులో భాగంగా విద్యా వ్యవస్థను పటిష్టం చేసే పనిలో పడ్డారు. తరచూ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల ప్రతిభను తెలుసుకుంటున్నారు. తరగతి గదిలో చాక్ పీస్ పట్టి విద్యార్థులకు పాఠాలను కూడా బోధిస్తున్నారు. ముఖ్యంగా హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న ఆహారంపై ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రభుత్వ హాస్టళ్ళను ఆకస్మిక తనిఖీ చేస్తూ ఆహార మెనూ పరిశీలిస్తున్నారు. నాణ్యమైన ఆహారం అందించని ఉపాధ్యాయులు, సిబ్బందిపై సస్పెన్షన్ల వేటు కూడా వేశారు. తనతో పాటు జిల్లా అధికారులు.. ప్రభుత్వ హాస్టల్లో నిద్రించేందుకు హాస్టల్ నిద్ర కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు.

### తలుపు తట్టు (వేకప్ కాల్) కార్యక్రమానికి శ్రీకారం

తాజాగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాలని భావించారు. హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా రాత్రి సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ లో ఆయన నిద్రించారు. తెల్లవారు జామున ఐదున్నర గంటలకు ఎలాంటి సమాచారం లేకుండా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మండలంలోని శేరి గూడెంలో పదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి ఇంటి తలుపును తట్టి నిద్ర లేపారు. ఇంటి తలుపులు తీసిన విద్యార్థితో.. భరత్ చంద్ర చారి అంటూ తాను జిల్లా కలెక్టర్ నని పరిచయం చేసుకున్నాడు. దీంతో ఆ విద్యార్థి కలెక్టర్ ను చూసి అవాక్కయ్యాడు. భరత్ చంద్ర చారికి తండ్రి లేకపోవడంతో తల్లి కష్టపడి చదివిస్తోంది.

కుటుంబ ఆర్థిక స్థితిగతులు, పదవ తరగతి పరీక్షల కోసం ఎలా చదువుతున్నావని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పదవ తరగతి అనేది విద్యార్థికి మైలు రాయి లాంటిదని, కష్టపడి చదువుకోవాలని విద్యార్థికి కలెక్టర్ సూచించారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతినెల ఐదు రూపాయల సొంత డబ్బులను ఇస్తానని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి ఐదువేల రూపాయలను విద్యార్థి భరత్ చంద్ర చారికి అందించాడు. చదువుకునేందుకు స్టడీచైర్ తో పాటు రైటింగ్ ప్యాడ్ ను కలెక్టర్ అందించాడు.

మిగతా 3లో..

## స్కూల్ ఫీజులు ఏడాదికోసారి పెంచుకోవచ్చు

- **విద్యా కమిషన్ సిఫార్సులు**
- **సౌకర్యాల ఆధారంగా 5 కేటగిరీలుగా విభజన**

**టి మీడియా, ఫిబ్రవరి 6, హైదరాబాద్ బ్యూరో:**

'తెలంగాణలోని ప్రైవేటు పాఠశాలల్లో ట్యూషన్ ఫీజును సంవత్సరానికి ఒకసారి పెంచుకోవచ్చు, వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారంగా ఆ పెంపు శాతాన్ని నిర్ణయించాలి. ఫీజుల నియంత్రణకు నియమించే కమిషన్ మూడేళ్లకోసారి ఈ రుసుములను సమీక్షించి సవరిస్తుంది.' ఈ మేరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి పలు సిఫార్సులు చేసింది. కమిషన్ గత నెలలో ఫీజుల నియంత్రణపై ముసాయిదాను ప్రభుత్వానికి అందజేసిన సంగతి తెలిసిందే. దానిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లోని సీనియర్ అధికారులు, ఇద్దరు డీఈవోలు, మరికొందరు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు బుధవారం సమావేశమైన చర్చించారు. ముసాయిదాలో చేసిన సిఫార్సులు ఇలా ఉన్నాయి.

**మోయలేని భారంగా మారిన ప్రైవేట్ చదువులు – ఫీజుల నియంత్రణ ఎలా ?**

**- Private Schools Fee Increased in Telangana**




ఫీజుల నియంత్రణకు రాష్ట్రస్థాయి కమిషన్ ఏర్పాటు చేయాలి. ఛైర్మన్‌గా హైకోర్టు లేదా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి లేదా విశ్రాంత ఐఏఎస్ అధికారిని నియమించాలని

మిగతా 3లో..

## రూ.10 కోట్లకు
# బులియన్ వ్యాపారి టోకరా

- **దుకాణాన్ని అమ్మి.. ఉడాయించిన వైనం**
- **గగ్గోలు పెడుతున్న బాధితులు**

**టీ మీడియా, ఫిబ్రవరి 6,గోదావరిఖని :**



రూ.10 కోట్లకు టోకరా పెట్టి.. బులియన్ వ్యాపారి పరారైన ఉదంతం పెద్దపల్లి జిల్లాలో సంచలనం రేపింది.. ఏకంగా దుకాణాన్ని అమ్మి ఉడాయించిన వ్యాపారి తీరుతో పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో బాధితులు లబోదిబోమంటున్నారు..

### నమ్మకమే పెట్టుబడి..

నమ్మకంగా వ్యాపారాలు చేయడం ఆ నమ్మకాన్ని అడ్డం పెట్టుకొని అప్పులు చేయడం.. ఆ తర్వాత కోట్ల రూపాయలతో ఉడాయించడం ప్రస్తుత కాలంలో పరిపాటిగా మారిపోయింది. తాజాగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో గత 35ఏళ్లుగా బులియన్ మార్కెట్ ప్రముఖ బులియన్ వ్యాపారి 10కోట్ల రూపాయలతో పరారైన ఉదంతం చర్చకు దారితీసింది. 35 ఏళ్ల క్రితం మహారాష్ట్ర ప్రాంతం నుండి ఇక్కడికి బతుకుదెరువుకు వచ్చిన సదరు వ్యాపారి బులియన్ మార్కెట్ రంగంలో ప్రముఖంగా ఎదిగాడు. గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ బులియన్ వ్యాపారి బంధువైన సదరు బంగారం దుకాణం కొంతకాలంగా నష్టాలను చవి చూస్తూ అప్పులకు గురైనట్లు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలోనే సదరు వ్యాపారి తనకు సంబంధించిన దుకాణ సముదాయాలను అమ్మకానికి పెట్టినట్లుగా చెబుతున్నారు.

### ఐదు రోజుల క్రితమే పరారీ..

వ్యాపారి ఐదు రోజుల క్రితమే పట్టణం విడిచి వెళ్లిపోయాడన్న విషయం గురువారం బయటకుపొక్కింది. దీంతో ఒక్కొక్కరుగా సదరు బులియన్ వ్యాపారికి అప్పులిచ్చిన బాధితులు, పెళ్లిళ్లు ఇతరత్రా కార్యక్రమాలకు నగలు చేసేందుకు డబ్బులు ఇచ్చిన బాధితులకు తెలియడంతో అంతా కూడా గోదావరిఖని పట్టణం లక్ష్మీ నగర్‌లోని బులియన్ మార్కెట్లోకి చేరుకోవడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. మేమంటే.. మేము.. అప్పులు ఇచ్చామంటూ సుమారు ఒక 100 మంది వరకు బాధితులు సదరు బులియన్ వ్యాపారికి సంబంధించిన దుకాణం వద్దకు చేరుకోగానే హడావుడి మొదలైంది. అప్పటికే బులియన్ వ్యాపారి ఆ దుకాణాన్ని అమ్మేశాడని తెలియడంతో బాధితులు షాక్‌కు గురై ఆందోళనకు దిగారు. మోసపోయామని తెలిసి బాధితులంతా గగ్గోలు పెడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గోదావరిఖని పట్టణ పోలీసులు దుకాణం వద్దకు చెరుకుని వివరాలను ఆరా తీశారు. మా ఇంట్లో పెళ్లిలకు సంబంధించి నగలు చేయమని లక్షలాది రూపాయలు ఇచ్చామని కొందరు బాధితులు అక్కడే రోదించడం కనిపించింది. రూ. 10 కోట్లతో ఉడాయించిన బిలియన్ వ్యాపారి ఉదంతం ఖనితోపాటు జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది..

# కేంద్ర బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

* జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, ఫిబ్రవరి 6,వనపర్తి బ్యూరో :**

కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పాలసీలను ప్రతి ఖాతాదారునికి అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపులు, సమన్వయ సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలు చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నవి కానీ ప్రయోజనాలు చాలా గొప్పగా ఉన్నాయని తెలిపారు. జీవన్ జ్యోతి భీమా కొరకు సంవత్సరానికి రూ. 430 సురక్ష యోజనకు కేవలం 20 రూపాయలు కట్టాల్సి ఉంటుంది అన్నారు. వినియోగ దారుడు మరణిస్తే భీమా ద్వారా కుటుంబ సభ్యులు ఆర్థిక ప్రయోజన పొందుతారని తెలిపారు. ఇంతటి మహత్తరమైన భిమాల పై ప్రజలకు అవగాహన లేదని అందువల్ల వినియోగదారు లు బ్యాంకుకు వచ్చినప్పుడు లేదా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి భీమా పాలసీలు చేయించాలని సూచించారు. రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు తప్పకుండా భీమా చేయించాలని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, వారందరికీ ఈ బీమా పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఖాతాదారుకు ఈ బీమా పథకాలను వివరించి, నమోదు చేసుకునేలా చేయాలన్నారు. స్వయం సహాయక బృందాల్లో ఉండే



మహిళలకు ప్రతి ఒక్కరికి కేంద్ర బీమా పథకాలు వర్తింపచేయాలని డి ఆర్ డి ఓ కు సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు.

ప్రజలకు సబ్సిడీ పథకాల పై అవగాహన ఉండదని, బ్యాంకు కు వచ్చే వారికి వివిధ రకాలైన సబ్సిడీ రుణాల పై అవగాహన కల్పించి రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు .పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి వెరిఫికేషన్ పూర్తయి, బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న 927 దరఖాస్తులను వెంటనే మంజూరు చేసి గ్రౌండింగ్ చేయాలని సూచించారు.ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయి, ఇంకా పెండింగ్ లో ఉన్న 23 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు ఏంటని బ్యాంకర్లను, ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ప్రశ్నించారు. ఆయా రుణాలు వేగంగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారుని వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు తెలుసుకుని బ్యాంకర్లతో కలిసి పరిష్కారం దిశగా పని చేయాలన్నారు. గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్ ట్రైబల్ కార్పొరేషన్) రుణాలు కేటాయిస్తుందని, అందులోభాగంగా జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్న రుణాలను గ్రౌండింగ్ చేయించే విధంగా దగ్గరుండి చర్యలు తీసుకోవాలని గిరిజన శాఖ అధికారిని ఆదేశించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం ఇటుక కు డిమాండ్ ఉందని, దీనికి సంబంధించి జిల్లాలో కొరత ఏర్పడిందని ఎవరైనా ఇటుక తయారి యూనిట్లు పెట్టేవారు ఉంటే పీఎం ఈజీపీ కింద వారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు.. ఈ సందర్భంగా నాబార్డ్ వారి పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, డీఆర్డీవో పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, గిరిజన శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, ఏఎల్డీఎం సాయి, ఇండస్ట్రీస్ జీఎం, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ విప్‌లకు'హరీశ్ రావు సత్కారం

**టీ మీడియా, ఫిబ్రవరి 6, మేడ్చల్ :**



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పార్టీ విప్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం హరీశ్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. హరీశ్ రావు వారిని శాలువా, పూల బొకేతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకుంటూ, చట్టసభలలో పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పని చేస్తామని వెల్లడించారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించిన జిసిడిఓ

**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**



ఆత్మకూర్ మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని గురువారం జిసిడిఓ శుభాలక్ష్మి సందర్శించిపదో తరగతి విద్యార్థులను ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా వార్షిక పరీక్షలకు ప్రిపేర్ కావాలని పరీక్షల సమయం కావున అందరు విద్యార్థులు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటర్ పరీక్షల విద్యార్థులతో కూడా సంభాషించి ఎగ్జామ్ కి మంచిగా ప్రిపేర్ కావాలని కఠినంగా ఉండే సబ్జెక్టును టీచర్ తో ఫ్రెండ్స్ తో చర్చించడం వలన అ విషయాలు జ్ఞాపకం ఉంటాయని. తెలియజేశారు. అనంతరం క్లాస్ రూమ్ కిచెన్ డైనింగ్ హాల్ ను పరిశీలించడం జరిగింది.

# తల్లితండ్రులను పట్టించుకోని వారి ఆస్తులు వాపస్

* సీపీకి ఫిర్యాదు చేసిన తల్లితండ్రులు

**టీ మీడియా,ఫిబ్రవరి 6,పెద్దపల్లి :**

రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయానికి గురువారం పోతారం గ్రామం,ముత్తారం మండలం,పెద్దపల్లి జిల్లాకి చెందిన గుజ్జుల సాయిలు, గుజ్జుల చిలకమ్మా అను ఇద్దరు వచ్చి,తమకు ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు కలరు. అందులో పెద్దకొడుకు మల్లికార్జున్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనిపై కి 2 ఎకరాల పొలం,చిన్న కొడుకు రమేష్ విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్నాడు.ఇతని పేరు పై 1 1/2 ఎకరాలు భూమిని తల్లితండ్రులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అట్టి పొలం కొనడానికి 10 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగింది అని ఇప్పుడు మేము అప్పు కట్టే పరిస్థితిలో లేము మరియు కుమారులు మా గురించి పట్టించుకోవడం లేదు. కనీసం నిత్య అవసరాల నిమిత్తం ఖర్చులు కూడా చూసుకోవడం లేదని సిపి కి ఫిర్యాదు చేయగా వాళ్ళ సమస్య తెలుసుకొన్న సీపీ,వారి కుమారులని పిలిపించి సమస్య తెలుసుకొని తొందరగా వారి సమస్య చట్ట ప్రకారంగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినాడు.




ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించింది అని వృద్ధ తల్లిదండ్రులు,సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా వివిధ రాష్ట్రాల్లో నిబంధనలు రూపొందించారు అన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన వెంకటేష్

**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణం 21వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గంధం బాలయ్య గత సంవత్సరం క్రితం కాలుకు ఫ్రాక్చర్ కావడం వల్ల కాలుకు రాడ్ వేయడం జరిగింది. వయసు రీత్యా కాలుకు ఇన్ఫెక్షన్ కావడం జరిగింది. విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ , వార్డు మహిళా నాయకురాలు గంధం చిట్టెమ్మ, ద్యారపోగు సురేందర్, గంధం కృష్ణమ్మ అందరు కలిసి గంధం బాలయ్య ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది.



## బిఆర్ఎస్లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**

ఏదుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంజన్ రెడ్డి సమక్షంలో చేరారు.గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా నాయకత్వంలో శేషిరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, భారత్ కుమార్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సురేష్,రాజు,బుచ్చి రెడ్డి,భాస్కర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదుల మండల కేంద్రం చేయడంలో, ఏదుల రిజర్వాయర్ వంటి పథకాల వల్ల మండలం మొత్తం సస్యశ్యామలం చేశారని అభివృద్ధికి మారు పేరు నిరంజన్ రెడ్డి అన్నారు.సమాచార లోపం కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయామని అందుకే నిరంజన్ రెడ్డికి అండగా నిలవాలని నిర్ణయించామని అన్నారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్,సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,రాజు రెడ్డి మాజీ ఎం.పి.టి.సి,రమేష్ మాజీ సర్పంచ్,సునీల్ కుమార్ మాజీ సర్పంచ్,శేషయ్య మాజీ ఉపసర్పంచ్,జాన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**కౌన్సిలర్లపై సస్పెన్షన్ ఎత్తివేత**

బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్స్ సమద్ , శాంతిరమేష్ నాయక్ పైన ఉన్న సస్పెన్షన్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు గతంలోనే ఎత్తివేయడం జరిగిందని పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస. రమేష్ గౌడ్ ఒక తెలిపారు.వారు పార్టీ కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొంటూ పార్టీ కోసం పని చేస్తున్నారని రమేష్ గౌడ్ తెలిపారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఏసిపి హనుమంతు రావు

**టీ మీడియా, ఫిబ్రవరి 6, మేడ్చల్:**




జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం బాలానగర్ ఏసిపి హనుమంతు రావు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎవరైతే హెల్మెట్ ఉండి కూడా పెట్టుకోకుండా బండి లేదా డిక్కీలో పెట్టేసి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్నటువంటి వాహనదారులను ఐడిపిఎల్ చౌరస్తా దగ్గర ఆపి వారికి ప్రత్యేకంగా హెల్మెట్స్ యొక్క ఇంపార్టెన్స్ ను వారికి తెలియజేశారు అలాగే ఆ హెల్మెట్ ను వారు పెట్టుకునేలా ప్రోత్సహించడం చేశారు. అంతేకాకుండా హెల్మెట్ అనేది మన రక్షణ కే కాకుండా మన కుటుంబ రక్షణ అని అన్నారు ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సిఐ మల్లేష్ మరియు ఎస్ఐలు కానిస్టేబుల్ పాల్గొన్నారు.




## ఎస్సీ వర్గీకరణతో నేతకానీలకు తీవ్ర అన్యాయం

* నేతకాని జీవన స్థితిగతులపై అధ్యయనం చేయాలి

**టీ మీడియా,ఫిబ్రవరి 6,పెద్దపల్లి :**

ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నేతకాని కులస్తులను తీవ్రంగా అవమానించి తీవ్రంగా అన్యాయం చేసిందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆరోపించారు.నేతకానీ సంఘం పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి పేగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయాన్ని నిన్నటి క్యాబినెట్లో ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 15 లక్షల పైగా ఉన్న నేతకానిలను కేవలం ఒక లక్షా ముప్పై వేల జనాభా గా చూపించడం దారుణమన్నారు. వర్గీకరణకు తాము వ్యతిరేకం కామని, వర్గీకరణ అనివార్యమైతే జనాభామాస ప్రకారం ఎవరికీ ఎంత వాటర్ రావాలో దాన్ని పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి వర్గీకరణ చేస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు.నేతకానీల హక్కుల సాధనకు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామని త్వరలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో నేతకాని మహార్ ముఖ్య నాయకులతో నేతకానిల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి నేతకానీలు,నేతకానీ ఉద్యోగస్తులు,యువకులు, అంబేద్కర్ వాదులు, మహిళా నాయకులు, నేతకాని ప్రజాప్రతినిధులు, రాష్ట్ర,జిల్లా,డివిజన్, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్,పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి మల్లేష్, కుమ్మరి యువరాజ్,కామేర పద్మ, మాదాసు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ వున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తాము

* జిల్లా ఎస్పీ రావుల గిరిధర్


**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**



క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు .కరీంనగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజుల క్రితం ముగిసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన 1) ఏ, యాదగిరి ఏఆర్‌ఓసి-2017 తైకాండ లో బంగారు పతకం 2) ఇ, ఈశ్వర్ ఏఆర్పిసి- 2253 కరాటేలో వెండి పథకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గురువారం రోజు తన ఛాంబర్ లో శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పోలీసు సిబ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి క్రీడాలలో పాల్గొనడానికి అనుమతిస్తూ ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. క్రీడా పోటీల ద్వారా వివిధ రకాల పోలీస్ విభాగాల మధ్య సుహృద్భావ వాతావరణం సమిష్టితత్వం ఏర్పడుతుందన్నారు. క్రీడా పోటీలో పాల్గొనడం ద్వారా సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో పని చేసే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులు వివిధ క్రీడల్లో తమకున్న ప్రత్యేక ప్రతిభను ఇటువంటి పోటీల్లో పాల్గొని ప్రదర్శించాలని దాంతోపాటు ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కూడా అదే అంకితభావాన్ని ప్రదర్శించాలని సూచించారు. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కనపర్చి జిల్లాకు మధ్య పేరు తీసుకురావాలని ఎస్పీ ఆశభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో సాయుధ దళాల అదనపు ఎస్పి, వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, పాల్గోన్నారు.

## ద్వాదశ దిన కర్మలో పాల్గొన్న ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**



వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, రాష్ట్ర ఏఐపీసీ మెడికల్ కో ఆర్డినేటర్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కంచర్ల దశరథ రెడ్డి ఇటీవల స్వర్గస్తులైనందున గురువారం మియాపూర్ నరేన్ నక్షత్ర కన్వెన్షన్ హాల్ లో జరిగిన ద్వాదశ దిన కర్మలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలు వేసి డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి నివాళు లు అర్పించారు.

# మహిళల న్యాయం కోసం భరోసా కేంద్రం

* జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**



సమాజంలో వేధింపులకు గురైన అమ్మాయిలు, మహిళలు న్యాయం కొరకు ఎక్కడికి వెళ్ళాలి ఎవరిని సంప్రదించాలి అనే సందిగ్ధం లేకుండా భరోసా కేంద్రం అండగా ఉంటుందని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా గురువారం ఉదయం పట్టణంలోని ఆర్టీసీ కాలనిలో ఉన్న భరోసా కేంద్రంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి భరోసా కేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో ఉన్న అమ్మాయిలు కావచ్చు మహిళలు కావచ్చు సమాజంలో లైంగిక వేదింపులు లేదా బాల్య వివాహాలు, గృహ హింసకు గురి అయితే భరోసా 1098 లేదా సమీప పోలీస్ స్టేషన్, 100 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ సత్వర న్యాయం, ఆర్థిక, విద్యా సహకారాలు అందించేందుకు భరోసా కేంద్రం పని చేస్తుందన్నారు.భరోసా ఏర్పాటు చేసిన తర్వాత 43 కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయడం జరిగిందన్నారుమంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు .అనంతరం విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి అయిదు మంది బాధితులకు 36 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిఎస్పీ వేంకటేశ్వర రావు, జిల్లా సంక్షేమ అధికారిఉ సుధారాణి, భరోసా కోఆర్డినేటర్ శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరుకు శాపంగా కాంగ్రెస్, బీజేపీలు

* మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**



పార్లమెంట్ సాక్షిగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వమని కేంద్రం ప్రకటించడంపై బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అరోపించారు. ఈ సందర్భంగా వారు మా పాలమూరు బిడ్డననే రేవంత్ రెడ్డి ఏడాదిగా పాలమూరు ఎత్తిపోతల పనులను పడావు పెట్టాడు.31 సార్లు ఢిల్లీకి వెళ్లినా రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా పాలమూరు ఎత్తిపోతల గురించి కేంద్రాన్ని అడిగిన పాపాన పోలేదు.ఏడాదిగా ఏపీ అక్రమంగా నీళ్లను తరలిస్తున్నా సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి తీసుకున్న చర్యలు శూన్యం అన్నారు.90 శాతం పూర్తయిన పాలమూరు ఎత్తిపోతలలో మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయకుండా రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది.12 మంది ఎమ్మెల్యేలను గెలిపించినందుకు కాంగ్రెస్, ఒక ఎంపీని గెలిపించినందుకు బీజేపీ పాలమూరు ప్రజలకు ఇస్తున్న రిటర్న్ గిఫ్ట్ ఇదేనా పాలమూరు సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయహోదా ఇస్తానన్న ప్రధాని మోడీ మాట తప్పాడు.ఏపీలో పోలవరానికి ఆర్థిక సాయం, కర్ణాటకలో అప్పర్ భద్రకు జాతీయహోదా ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మొండిచేయి చూపింది. పార్లమెంట్ లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయహోదా ఇవ్వమని కేంద్రం ఇచ్చిన సమాధానం నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీల వైఫల్యం, వివక్షను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎండగట్టారు.

## అమ్మవారి నెల పూజ కార్యక్రమం

**టీ మీడియా, ఫిబ్రవరి 06,చిన్నంబావి:**



చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలోని నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ బంగారు మశమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవం ప్రారంభం నలభై దినములు పూర్తయిన సందర్భంగా బంగారు మశమ్మకు నెల పూజ కార్యక్రమం ఘనంగానిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గారి లావణ్య, జగ్గారి శ్రీధర్ రెడ్డి, జగ్గారి శ్రీకాంత్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, లు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం మేకపోతుతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. బంగారు మైసమ్మ తల్లి అంటూ అమ్మవారిని ప్రార్థించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు ఆలయ కమిటీ దాతలు ఏర్పాటు చేశారని తెలిపారు. గ్రామస్తులను మీ మొక్కలు అమ్మవారికి చెల్లించుకోవచ్చని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్న భోజనం కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల పోటీకీ సిద్దంగా బిజెపి

* జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :**



రాబోయే స్థానిక ఎన్నికలపై చర్చించడానికి గురువారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉందని జిల్లావ్యాప్తంగా సర్పంచి ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలకు బిజెపి పార్టీ పూర్తిస్థాయిలో పోటీ చేయడానికి అభ్యర్థులను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా జిల్లా స్థాయి, అసెంబ్లీ స్థాయిలో ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీలు మండల ఇంచార్జులను నియమించి మొదటగా పోలింగ్ బూత్ స్థాయిలో సమావేశాలు, శక్తి కేంద్రం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి పోటీచేసే ఆశావావుల అభ్యర్థనలను తీసుకోవాలని పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసానివ్వాలని నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రతి పోలింగ్ బూత్ కేంద్రం నుంచి పదిమంది సభ్యులతో పాటు మండల,జిల్లా కమిటీలు, మోర్చాల కమిటీలు సెల్ కన్వీనర్ పూర్తి స్థాయిలో పాల్గొనేలా జిల్లా స్థాయిలో స్థానిక ఎన్నికలపై సమరభేరి సభను నిర్వహిస్తామని ఆ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి లేదా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చే స్థానిక ఎన్నికలకు సమరశంఖం పూరించనున్నామని తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా రెండవ పర్యాయం నియమితులైన డి.నారాయణ ను ముఖ్య నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, చిత్తారి ప్రభాకర్, జ్యోతి రమణ , జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, ఏ.సీతారాములు, మీడియా ఇంచార్జి పెద్దిరాజు, ఎ ఆగపోగు కుమార్ , గోపీనాథ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలోకి పార్టీ పల్టీ కొట్టడంతో ట్రాక్టర్

**టీ మీడియా ,ఫిబ్రవరి 6 ,కొణిజర్ల :**



మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామ సమీపంలోని ఎన్నెస్పి కాలవలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు.పెద్దగోపతి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ తడికమల్ల రవి అనే వ్యక్తి పొలం పనుల నిమిత్తం ట్రాక్టర్ పై వెళ్తుండగా ఎన్ఎస్పి కెనాల్ సమీపంలో గుంతను తప్పించబోయి ప్రమాదవశాత్తు అదుపుతప్పి ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో ట్రాక్టర్ ఎన్ఎస్పి కాలువలో పడిపోయింది . దీంతో ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తున్న రవి ఎన్ఎస్పి కాలువలో మునిగిపోయి మృతి చెందాడు . అదే ట్రాక్టర్లో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు గాయాలు అయ్యాయి . స్థానికులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు ప్రమాద సంఘటనపై కొణిజర్ల ఎస్సై సూరజ్ కేసు నమోదు చేశారు. భౌతికకాయాన్ని సందర్శించిన జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , తాత సుధాకర్ , మరియు అనుమోలు నాగేశ్వరావు , రచ్చ సత్యం , యలనాటి లక్ష్మణ్ , రాయల వెంకటేష్, మేరుగా ఆనందరావు, తేలపుట్ల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# శిర్డీ ఉచిత భోజనానికి టోకెన్

- నేరాలు అరికట్టేందుకు సంస్థాన్ నిర్ణయం



**టి మీడియా, ఫిబ్రవరి 6, శిర్డీ :** శిర్డీ సాయిబాబా భక్తులకు అలర్ట్. సాయి ప్రసాదాలయం నిబంధనలలో కీలక మార్పులు చేసింది సాయిబాబా సంస్థాన్. మద్యపానం, ధూమపానం, నేర ప్రవృత్తి ఉన్నవారిని అరికట్టేందుకు ప్రసాదాలయంలో టోకెన్ వ్యవస్థను అమలు చేయాలని నిర్ణయించింది. సాయి దర్శనం తర్వాత ఉచిత భోజన టోకెన్లను అందించడానికి ఏర్పాట్లు చేసింది. గురువారం(ఫిబ్రవరి 6) ఈ నిబంధన అమల్లోకి వచ్చింది. ఇప్పుడు టోకెన్ లేకుండా భక్తులు ప్రసాదాలయంలోని ప్రవేశించలేరని సాయి సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోరక్ష్ గాడిల్కర్ తెలిపారు.

**రోజుకు 50వేల మందికి ఉచిత భోజనం**

శిర్డీలోని సాయి బాబా సంస్థాన్ ఆధ్వర్యంలో నడిచే భోజనశాలలో రోజుకు సగటున యాభై వేల మంది భక్తులు ఉచిత సాయి ప్రసాదాన్ని తింటున్నారని చెప్పారు గోరక్ష్ గాడిల్కర్. అదే సమయంలో నేర ప్రవృత్తి ఉన్నవారు, డ్రగ్స్ బానిసలు, ధూమపానం చేసేవారు కూడా భోజనశాలలోకి ప్రవేశించి తింటున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని వెల్లడించారు. అందుకే అలాంటివారు భోజనశాలలోకి ప్రవేశించకుండా ఉండేందుకు సాయిబాబా సంస్థాన్ కొన్ని ఆంక్షలు విధించిందని తెలిపారు.

**శిర్డీ సాయి మందిర్ అన్నదాన సత్రం**

"సాయిబాబా దర్శనం అనంతరం బయటకు వచ్చే భక్తులకు సాయి ప్రసాదాలయంలో ఉచిత భోజన టోకెన్?తో పాటు విభూది, బూందీ ప్రసాదాన్ని అందిస్తాం. ఒకవేళ దర్శనానికి ముందే భోజనం చేయాలనుకునే భక్తులకు ప్రసాదాలయంలో ఉచితంగా టోకెన్లు అందజేస్తాం. సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో నడిచే రెండు ఆస్పత్రుల రోగులు, వారి కుటుంబీకులకు వసతి ఏర్పాట్లు చేస్తాం. అలాగే ఉచిత భోజన టోకెన్లు కూడా ఇస్తాం. శిర్డీకి వచ్చే ఏ భక్తుడూ ఆకలితో ఉండరు." అని సాయి సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోరక్ష్ గాడిల్కర్ పేర్కొన్నారు.

**ఇద్దరు ఉద్యోగుల హత్య నేపథ్యంలో అలర్ట్**

ఇటీవలే సాయి సంస్థాన్?కు చెందిన ఇద్దరు ఉద్యోగులు దారుణ హత్యకు గురయ్యారు. దీంతో అక్కడి పరిపాలనా యంత్రాంగం, సాయి సంస్థాన్ అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో శిర్డీలో నేరాలను తగ్గించేందుకు పలు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే ప్రసాదాలయంలో ప్రవేశించేవారికి టోకెన్?ను తప్పనిసరి చేసింది. శ్రీ సాయి ప్రసాదాలయం .దేశం నలుమూలల నుంచి ప్రజలు ఉచితంగా భోజనం చేసేందుకు శిర్డీకి వస్తుంటారని బీజేపీ మాజీ ఎంపీ సుజయ్ విఖే పాటిల్ ఆరోపించారు. మహారాష్ట్రలోని యాచకులంతా శిర్డీలోనే గుమిగూడారని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో సాయి ప్రసాదాలయంలో ఉచిత భోజనం ఆపేయాలని, భోజనానికి డబ్బులు వసూలు చేయాలని డిమాండ్లు వచ్చాయి. ఇప్పుడు సాయి సంస్థన్ కీలక మార్పులు చేపట్టింది.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన సింగిరెడ్డి నిరంజన్



**టీ మీడియా, ఫిబ్రవరి 6, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం అంజనగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త చింతకుంట గోపాల్ వాళ్ళ తండ్రి చింతకుంట మన్యం మరణించాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.వనపర్తి మండలం నాగమ్మ తండా కి చెందిన ముడావత్ తాపి మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ , వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు కె మాణిక్యం, నాయకులు శేఖర్ నాయక్ చిట్యాల రాము, జోహేబ్ హుస్సేన్ గోపాల్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ధర్మ వాసు దేవ్ , గ్రామ అధ్యక్షుడు రాజు , గ్రామ యూత్ అధ్యక్షుడు యాదగిరి మరియు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**క్రీడాకారుణ్ణికి ఆర్థిక సహకారం**

గోపాల్ పేట మండల కేంంద్రానికి చెందిన ప్రభాకర్ నేపాల్ టి20 దివ్యాంగుల క్రికెట్ పోటీలకు ఏంపికైనాడు. ఈ సందర్భంగా ప్రభాకర్ కు ప్రేమ్ నాథ్ రెడ్డి ఆర్థిక సహకారం అందించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కె.బి.ప్రభాకర్ ను అభినందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమములో వాకిటి శ్రీధర్, నందిమల్ల. అశోక్,చిట్యాల.రాము పాల్గొన్నారు.

**నూతన వరుడుని ఆశీర్వదించిన మాజీ మంత్రి**

గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు సోదరుడు బాసు గోపాల్ కృష్ణ వివాహ వేడుక శుక్రవారం ఉండగా గురువారం కాబోయే వరుడుని నూతన వస్త్రాలు అందజేసి, అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, ఎస్. రాము నాయుడు, రాయపురం వీరేష్, నూరు పాషా,రాజు నాయుడు,కురువ పల్లయ్య,జమలద్దీన్,బింగిదొడ్డి మత్తాలి, వెంకటరమణ, సాయికుమార్, వెంకటేష్, ఆంజనేయులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**పామాయిల్ తోట సందర్శన**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బాలగేరి వెళ్లే మార్గ మధ్యలో మిట్టదొడ్డి గ్రామ సమీపంలో ఉన్న మిట్టదొడ్డి గ్రామానికి చెందిన నరసింహారెడ్డి పామాయిల్ తోటను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆ తోటకు వెళ్లి ఆ తోటలో ఉన్న పామాయిల్ ప్రతి చెట్టును క్షుణ్ణంగా పరిశీలించారు.
అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూఈ పామాయిల్ తోటలకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి ను ఇస్తూ అధిక మొత్తంలో లాభాలను రైతులకు ఇచ్చే పంట అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, భద్రయ్య వేమారెడ్డి, జమాలుద్దీన్, వీరేష్, మత్తాలి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలభిషేకం



**టీ మీడియా, ఫిబ్రవరి 6, మేడ్చల్:** సీఎం రేవంత్ రెడ్డి కుల గణన, రిజర్వేషన్ వర్గీకరణపై చారిత్రాత్మక ,సాహసోపేతమైన నిర్ణయాన్ని తిసుకునంధుకు కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం లోని అంబేద్కర్ విగ్రహానికి పుల్లదండ వేసి రేవంత్ రెడ్డికి పాలు అభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, రాము యాదవ్, శ్రీశైలం యాదవ్, భరత్ రెడ్డి, పృధ్వి, ఎన్ ఎస్ యు ఐ, ఐవైసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంతులమ్మల మధ్య విభేదాలు

- బాలికలను చితకబాదిన వైస్ ప్రిన్సిపల్



**టీ మీడియా, ఫిబ్రవరి 6,జనగామ:** ఇద్దరు పంతులమ్మల మధ్య విభేదాలు బాలికల పాలిట శాపమైంది. గురుకుల పాఠశాలలో తనకు గిట్టని టీచర్ తో ఎక్కువ సమయం కేటాయించారని ఓ వైస్ ప్రిన్సిపల్ కర్కశంగా ప్రవర్తించిందని బాధిత బాలికలు ఆవేదన వ్యక్తంచేశారు. స్టడీ వరకు ఎందుకు ఆలస్యమైందని ఐదుగురు బాలికల చేతులకు వాతలు వచ్చేలా కొట్టిందని వారు ఆరోపించారు. విషయం తెలుసుకున్న బాధిత బాలికల తల్లిదండ్రులు గురుకుల పాఠశాల ముందు ఆందోళన దిగారు. ఈ సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల పాఠశాలలో జరిగింది. రమాదేవి అనే వైస్ ప్రిన్సిపాల్ ఐదుగురు 9వ తరగతి చదువుతున్న ఐదుగురు బాలికలను చితికబాదింది. చేతులకు వాతలు వచ్చేలా కర్రతో కొట్టింది. చేతులు కమలిపోయి అన్నం కూడా తినలేని పరిస్థితిలో ఉన్న ఆ బాలికలు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వాళ్ళ చేతులపై వాతలు చూసి ఆందోళన చెందిన బాలికల తల్లిదండ్రులు వైస్ ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు గిట్టని టీచర్ తో విద్యార్థులు ఎక్కువ సమయం కేటాయించారని.. విభేదాలు ఉండడం వల్ల ఆ టీచర్ పై ఉన్న కోపాన్ని పిల్లలపై చూపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.టీచర్స్ మధ్య వ్యక్తిగత విభేదాలు పిల్లలపై చూపడం ఏంటని బాలికల తల్లిదండ్రులు ప్రశ్నించారు. పిల్లల చేతులు కమిలిపోయేలా ఎలా కొడతారని తల్లిదండ్రులు ప్రశ్నించారు. బాలికలను విచక్షణారహితంగా కొట్టిన వైస్ ప్రిన్సిపల్ రమాదేవి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. చివరకు గురుకుల పాఠశాల సిబ్బంది బాలికల తల్లిదండ్రులతో మాట్లాడి నచ్చచెప్పడంతో ఆందోళన విరమించారు.




## కుష్టి వ్యాధి పై అవగాహన సదస్సు

**టీ మీడియా ,ఫిబ్రవరి6,పెద్దపల్లి బ్యూరో :** మహాత్మా గాంధీ వర్ధంతినీ పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పక్షము రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా కుష్టి వ్యాధి పై అవగాహన సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా శ్రీరాంపూర్ మండలం లోని ఇప్పులపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలోపెద్దపెల్లి జిల్లా డిప్యూటీ పార మెడికల్ ఆఫీసర్ బి.దేవిసింగ్ హెల్త్ ఏ క్షేటెన్షన్ ఆఫీసర్ కె. శ్రీనివాస్ వినీత్,పి. హెచ్.సి. శ్రీరాంపూర్ ఎస్ భాగ్యలక్ష్మి పబ్లిక్ హెల్త్ నర్స్ వారి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా క్రిసెంట్ పాఠశాలల అధినేత శ్రీ సయ్యద్ వజాహతుల్లాహ్ అయాజ్ సీఈవో సయ్యద్ తహబీలాల్ ఎండి జమీరుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఇది వచ్చే ముందు వచ్చిన తరువాత ఎలాంటి లక్షణాలు ఉంటాయో విద్యార్థులకు వివరించారు.ఇది తెల్ల మచ్చగా ఉండి రాగి కలర్లో వుంటుందని దీనిపైన వెంట్రుకలు వుండవని చెమట నిలువ దని వారన్నారు.ఎలాంటి లక్షణాలు ఎవరికైనా కనబడితే వెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో చూపించుకుంటే ఉచితంగా ట్రీట్మెంట్ ఇస్తారని తెలియజేశారు.ఈ విషయాలను మీరు మీ బంధువులకు స్నేహితులకు మీ ఇంటి చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులకు బోధించారు. దీనిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు పుష్టి కరమైన ఆహా రము తీసుకోవాలని సమయం తప్పకుండా వ్యాయామ చేయాలని తద్వారా వ్యాధి నిరోకశక్తి పెరిగి తద్వారా దీని బారి నుండి రక్షించుకోవచ్చు నీ అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎస్ సరోజన ఏఎన్ఎం శ్రీరాంపూర్ ఎస్ మౌనిక ఆశ వర్కర్ శ్రీరాంపూర్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ నసిర్ , అకడమిక్ ఇన్చార్జి జాఫర్ జర్నలించార్జి షబీనా మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన



**టీ మీడియా ఫిబ్రవరి 06, చిన్నంబావి:** చిన్నంబావి మండలం గూడెం గ్రామం కాశిరెడ్డి వాగుపై బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి విచేయుచున్న రాష్ట్ర ఎక్సైజ్, సంస్కృతిక, పురావస్తు, పర్యాటక శాఖ, మంత్రి జూపల్లి కృష్ణా రావు ఉదయం 10 గంటలకు విచ్చేయనున్నారు. అనీ కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

# ఢిల్లీలో కెటిఆర్ బృందం విన్నపాలు

### నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్‌లతో భేటి



**టీ మీడియా, ఫిబ్రవరి 6,న్యూఢిల్లీ :** తెలంగాణలో ప్రధానమైన పలు రోడ్లను మరింత విస్తృత పర్చేందుకు, అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ లకు వినతిపత్రాలు అందజేసింది తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, కే.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, మాజీ ఎంపీ బీ.వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లతో ఉన్న బృందం ఇవాళ పార్లమెంట్ ఆవరణలోని కార్యాలయాల్లో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ లతో విడి విడిగా భేటీ అయ్యారు.మానవ వనరుల అభివృద్ధి శాఖ (విద్యా శాఖ) మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు తెలంగాణకు ఐఐఎంను వెంటనే మంజూరు చేయాలని, పలు త్రిపుల్ ఐటీలు, కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో నవోదయ పాఠశాలలను నెలకొల్పాలని కోరారు. అలాగే తెలంగాణలో రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని మరో కేంద్ర మంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.. బీఆర్ఎస్ నేతలు చెప్పిన అంశాలు, కోరిన పనుల పట్ల కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారు. ఇక ఈసందర్భంగా కేంద్ర మంత్రులు గడ్కరీ, ధర్మేంద్రలకు పుష్పగుచ్చాలిచ్చి శాలువాలతో సత్కరించారు కేటీఆర్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు బాల్క సుమన్, డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, ఆంజనేయులు గౌడ్, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రెండు రోజుల పాటు అక్కడే**

ఇక ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యే అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. దీనిపై న్యాయవాదులతో మాట్లాడేందుకు రెండు రోజుల పాటు కేటీఆర్ ఢిల్లీలోనే ఉండనున్నారు..ఈ రెండు రోజుల కార్యక్రమంలో కేటీఆర్ బృందం పలువురు కేంద్ర మంత్రులను కలువనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి..

## స్కూల్ ఫీజులు ఏడాదికోసారి పెంచుకోవచ్చు

సూచించింది. పాఠశాల విద్యాశాఖలో పని చేసిన విశ్రాంత సంయుక్త సంచాలకుడు, ఛార్టెర్డ్ అకౌంటెంట్ సభ్యులుగా ఉంటారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లా రుసుముల నియంత్రణ కమిటీ (టీఎఫ్ఆర్సీ)లు ఉంటాయి. అవి తమ జిల్లాల పరిధిలోని పాఠశాలల ఫీజులను నియంత్రిస్తాయి. ఒకవేళ డీఎఫ్ఆర్సీలు నిర్దేశించిన ఫీజుపై అభ్యంతరాలుంటే రాష్ట్రస్థాయి కమిషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రైవేటు పాఠశాలలను 5 కేటగిరీలుగా విభజించాలి. రాష్ట్రంలో సుమారు 11,500 ప్రైవేటు స్కూల్స్ ఉన్నాయి. పాఠశాలకున్న స్థలం, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాళ్లు, క్రీడా స్థలం, ఇతర సౌకర్యాల ఆధారంగా కేటగిరీలను నిర్ధారించాలి. తరగతి గదిలో ఒక్కో విద్యార్థికి సగటున 25 చదరపు అడుగుల స్థలం కేటాయించాలి. చివరిది అయిన 5వ కేటగిరికి చెందిన పాఠశాలలు రూ.32 వేల వరకు ఫీజు వసూలు చేసుకునే అవకాశం ఉంది. కానీ ఆ పాఠశాలకు ఎకరా విస్తీర్ణం ఉండాలి. 2వ కేటగిరీ ఫీజు గరిష్ఠంగా రూ.2 లక్షలలోపు ఉండొచ్చు. మొదటి కేటగిరీ స్కూల్‌కు గరిష్ఠ రుసుం ఇంకా నిర్ణయించలేదు. అందులో ఉండే వివిధ రకాల సౌకర్యాలను బట్టి నిర్ణయిస్తారు. 3,4 కేటగిరీల వివరాలు తెలియాల్సి ఉంది. నిర్దేశించిన ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తే విచారణ జరిపి మొదటిసారి రూ.లక్ష జరిమాన విధిస్తారు. రెండోసారి రూ.2లక్షలు, మూడోసారి రూ.5 లక్షల జరిమాన వసూలు చేస్తారు. ఆ తర్వాత కూడా నిబంధనలను అతిక్రమిస్తే ఆ ఫఠశాల అనుమతిని రద్దు చేస్తారు. పాఠశాలలు వసూలు చేస్తున్న ఫీజులను వెబ్‌సైట్లో ఉంచాలి. వాటి ఆడిట్ నివేదికలను సైతం పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి.

### తెల్లవారుజామున ఇంటి తలుపు తట్టిన అధికారి

**విద్యార్థులకు పదవ తరగతి మైలురాయి**

విద్యార్థులు చదువు కోసం తల్లిదండ్రులు కష్టపడుతుంటారని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మీ అమ్మ.. నిన్ను కష్టపడి చదివిస్తున్నందుకు పదో తరగతిలో మంచి మార్కులు సాధించి వారికి సంతోషం ఇవ్వాలని విద్యార్థి భరత్ చంద్ర చారికి కలెక్టర్ హితవు పలికారు. పదవ తరగతిలో కష్టపడి చదివి పాస్ అయితే జీవితంలో విజయానికి తొలి మెట్టు అవుతుందని, కష్టపడి చదివి తల్లితండ్రులు,గురువులు జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు. భరత్ జీవితంలో స్థిరపడేవరకు సహకారం అందిస్తానని కలెక్టర్ తెలిపారు.

**పోలీస్ ఆఫీసర్ కావాలని ఉంది: విద్యార్థి భరత్..**

జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెల్లవారుజామున మా ఇంటి తలుపు తట్టడం (వేకప్ కాల్)అవాక్కయ్యానిని, కలెక్టర్ గారే స్వయంగా ఇంటికి రావడాన్ని నమ్మలేక పోతున్నానని విద్యార్థి భరత్ చంద్ర చారి చెబుతున్నాడు. తనకు పోలీస్ ఆఫీసర్ కావాలని ఉందని కష్టపడి సాధిస్తానని, మా ఇంటికి కలెక్టర్ రాకతో తనలో ఆత్మవిశ్వాసం పెరిగిందని భరత్ చంద్ర చెబుతున్నాడు. బాగా చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తానని తెలిపాడు. మా ఇంటి తలుపు తట్టి తన కొడుకును ప్రోత్సహించడం పట్ల జిల్లా కలెక్టర్ కు విద్యార్థి తల్లి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆగిపోయిన స్టీల్ వంతెన పనులు

- బిల్లులు రావడం లేదని ఆపేసిన కాంట్రాక్టర్



**టీ మీడియా ,ఫిబ్రవరి 6 యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట వద్ద మెకలై స్టీల్‌తో నిర్మిస్తున్న 64 మీటర్ల లింక్ ఫ్లైఓవర్ పనులు దాదాపు 5 నెలలుగా జరగడం లేదు. రానున్న మూడు నెలల్లో అసంపూర్తి పనులు పూర్తి చేయాలని గతేడాది సెప్టెంబరు 18న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ పనులలో ఎలాంటి చలనం లేకపోవడంతో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.యాదగిరిగుట్టలో సుందరంగా తీగెల వంతెన (మెకలై స్టీల్ ఫ్లైఓవర్) నిర్మాణ పనులు పూర్తి చేయాలని గతంలో ప్రభుత్వం సంకల్పించింది. యాదగిరి గుట్టపై ప్రధానంగా రవాణా రద్దీని క్రమబద్ధీకరించి సాఫీగా దర్శన ఏర్పాట్లు జరిగేలా భారీ పై వంతెన నిర్మించేందుకు ఐదేళ్ల క్రితమే నిర్ణయం జరిగింది. 2020 నవంబరులో రూ.34 కోట్ల అంచనాతో ఈ వంతెన త్వరితగతిన నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అనంతరం వెంటనే నిర్మాణ పనులు కూడా ప్రారంభమైయ్యాయి. మొత్తం 450 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో ఈ పనులు కొద్ది మేర జరిగాయి. ఇప్పటికే 386 మీటర్ల మేర పై వంతెన పనులు జరిగాయి. ఇంకా 64 మీటర్ల పై వంతెన లింక్? పనులు జరగాల్సి ఉంది.గుట్టపై పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ : హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు గుట్టకు రాగానే వైకుంఠ ద్వారం నుంచి 2 కిలో మీటర్ల దూరంలో ఉన్న మార్గం నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. కార్లు, బస్సులు, ఇతరత్రా భారీ వాహనాలు గుట్టకు కుడివైపు మార్గం నుంచి పైకి వెళుతున్నాయి. ప్రస్తుతం వీరికి రాకపోకలు ఇచ్చికమైనప్పటికి వచ్చేప్పుడు మాత్రం పాత ఘాట్‌రోడ్డు నుంచి గుట్ట దిగి వెళుతున్నాయి.గతంలో గుట్ట దిగివెళుతుండగా ఓ భారీవాహనం అదుపుతప్పి తీవ్ర ప్రమాదానికి గురైంది. గుట్టకు వెళ్లేందుకు, దిగేందుకు ఈ మార్గం ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరిగేవి. రహదారులు భవనాల శాఖ ఉన్నతాధికారులు త్వరితగతిన స్పందిస్తే ఈ వంతెనతో భక్తులకు మరింత సౌకర్యంగా మారే అవకాశాలున్నాయి.యూకే సాంకేతికత పూర్తయితేనే సార్థకత : యునైటెడ్ కింగ్‌డమ్(యూకే) నుంచి ప్రత్యేకంగా తీగల వంతెన నిర్మాణ సామగ్రిని తెచ్చేందుకు గతంలో గుత్తేదారు తీవ్రంగా ప్రయత్నించారు. దీని నిర్మాణానికి కావాల్సిన భారీ క్రేన్, ఇతర సామగ్రిని కూడా సమకూర్చుకున్నారు. రూ.34 కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభమవ్వగా దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. ఇంకా చేసిన పనులకు బిల్లులు మంజూరు గుత్తేదారుకు కాలేదు. వారు ఆ పనులు అలాగే అర్థాంతరంగా వదిలేసి వెళ్లిపోయారు. ఇంకా 64 మీటర్ల పని ఎప్పుడు పూర్తవుతుందోనని తెలియని పరిస్థితి ఉంది. ఇదే విషయాన్ని సంబంధిత అధికారులను అడగగా వారం రోజుల్లో మరోసారి సంబంధిత కాంట్రాక్టర్?తో మాట్లాడి అసంపూర్తి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అక్రమ వలసదారుల తరలింపు కొత్తేం కాదు

**అది అన్ని దేశాల బాధ్యత**

**రాజ్యసభలో కేంద్ర మంత్రి జైశంకర్ ప్రకటన**



**టి మీడియా, ఫిబ్రవరి 6, ఢిల్లీ :** అక్రమ వలసదారులను స్వదేశాలకు తిప్పి పంపడం కొత్తేమీ కాదని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. 2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయని వివరించారు. బుధవారం 104 మంది భారతీయులను అమెరికా స్వదేశానికి తిప్పి పంపిన నేపథ్యంలో రాజ్యసభలో గురువారం ప్రకటన చేశారు విదేశాంగ మంత్రి.అక్రమ వలసలను అరికట్టేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామని జైశంకర్ తెలిపారు. వలసల సమయంలో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. అన్ని దేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపించేస్తోందన్నారు. ఇతర దేశాల్లో తమ పౌరులు చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు తీసుకెళ్లిపోవడం అన్ని దేశాల ప్రభుత్వాల బాధ్యత అని వివరించారు. అక్రమ వలసదారుల తరలింపును అమెరికా కస్టమ్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అథారిటీఅమలు చేసిందని వెల్లడించారు. తరలిస్తున్న వలసదారుల పట్ల ఎలాంటి అవాంఛిత ఘటనలు జరగకుండా చూసేందుకు అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.




## డెలివరీ బాయ్స్‌కు కేంద్రం గుడ్ న్యూస్

- ప్రత్యేక పింఛను పథకానికి రూపకల్పన
- త్వరలోనే కేంద్ర కేబినెట్ పరిశీలనకు దస్త్రం!

**టీ మీడియా ,ఫిబ్రవరి 6 ఢిల్లీ :** దేశంలోని వివిధ ఆన్‌లైన్ వేదికల్లో పనిచేస్తున్న కోటి మందికిపైగా గిగ్ వర్కర్లకు త్వరలోనే కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించనుంది! వారి కోసం ప్రత్యేక పింఛను పథకాన్ని అమలు చేసేందుకు మోదీ సర్కారు సన్నద్ధం అవుతోంది. త్వరలోనే ఈ ప్రతిపాదనను కేంద్ర కేబినెట్ పరిశీలనకు కార్మిక శాఖ పంపనున్నట్లు తెలుస్తోంది. గిగ్ వర్కర్లు విధి నిర్వహణ క్రమంలో చేసే ప్రతి లావాదేవీలో నుంచి కొంత మొత్తాన్ని 'సామాజిక భద్రతా చెల్లింపు' కింద పింఛను ఖాతాలో జమ చేస్తారని అధికార వర్గాలు తెలిపాయి.ఆర్థిక అవసరాల కోసం కొన్ని రోజులు లేదా కొన్ని గంటలు స్విగ్గీ, ర్యాపిడో, ఓలా, జొమాటో, ఉబెర్, అమెజాన్ వంటి ఆన్‌లైన్ సర్వీసుల్లో పనిచేసే వారిని 'గిగ్ వర్కర్లు' అంటారు. వీరి పని తాత్కాలికం, ఆదాయమూ తాత్కాలికమే. నెలవారీ వేతనం లభించదు.

**ప్రతి లావాదేవీలో నిర్దిష్ట మొత్తం పింఛనుకు**

అందుకే గిగ్ వర్కర్ల ద్వారా జరిగే ప్రతి సర్వీసు లావాదేవీ నుంచి 'సామాజిక భద్రతా చెల్లింపు' కోసం ఎప్పటికప్పుడు నిర్దిష్ట శాతంలో మొత్తాన్ని కేంద్ర కార్మికశాఖ స్వీకరించనుంది. ప్రతి లావాదేవీపై ఎంత శాతాన్ని పింఛను కోసం సేకరించాలనే దానిపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయాన్ని తీసుకోలేదు. వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) తరహాలో ఈ మొత్తాన్ని ఆన్‌లైన్ సర్వీసుల సంస్థల బిల్లుల నుంచి నిర్బంధంగా సేకరిస్తారు. గిగ్ వర్కర్లు రెండు లేదా అంతకంటే ఎక్కువ ఆన్‌లైన్ సర్వీసుల కోసం పనిచేసినా ఈ పింఛను పథకం ద్వారా లబ్ధి పొందొచ్చు.

**విత్‌డ్రాకు రెండు ఆప్షన్లు**

పింఛను ఖాతాలో జమయ్యే డబ్బును విత్‌డ్రా చేసుకునేందుకు గిగ్ వర్కర్లకు రెండు ఆప్షన్లు ఇవ్వనున్నారు. పదవీ విరమణ పొందే సమయానికి పింఛను ఖాతాలో జమయ్యే డబ్బుపై వచ్చిన వడ్డీ ఆదాయాన్ని విత్ డ్రా చేసుకోవడం మొదటి ఆప్షన్. పింఛను ఖాతాలో జమైన డబ్బును కొన్ని ఈఎంఐలుగా విభజించుకొని, విడతలవారీగా ఆ మొత్తాన్ని బ్యాంకు ఖాతాలోకి పొందడం రెండో ఆప్షన్.

**కేంద్ర బడ్జెట్‌లోనూ వరాలు**

ఇటీవలే కేంద్ర బడ్జెట్‌లోనూ గిగ్ వర్కర్లకు సంబంధించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటనలు చేశారు. వారికి గుర్తింపు కార్డులను అందించడం సహా ఈ-శ్రమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. 'ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన' ద్వారా వారికి ఆరోగ్య భద్రత కల్పిస్తామని నిర్మల వెల్లడించారు. రానున్న రోజుల్లో వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి కూడా గిగ్ వర్కర్లు లబ్ధి పొందొచ్చు.

**ఈ-శ్రమ్ పోర్టల్‌తో ఎంతో లబ్ధి**

ఈ-శ్రమ్ పోర్టల్‌ను 2021 ఆగస్టులో ప్రారంభించారు. అసంఘటిత రంగంలోని కార్మికుల వివరాల నమోదు కోసం, వారికి సహాయ సహకారాలను అందించేందుకు దీన్ని తీసుకొచ్చారు. దీని ద్వారా ఇప్పటికే చాలామంది కార్మికులకు యూనివర్సల్ అకౌంట్ నంబర్-UAN నంబరును మంజూరు చేశారు. అసంఘటిత రంగ కార్మికుల వివరాలతో నేషనల్ డేటాబేస్ ఆఫ్ అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్-NDUWను రూపొందించారు. 2025 జనవరి 27 నాటికి దేశవ్యాప్తంగా 30.58 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేసుకున్నారు. వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 12 పథకాలను దీనితో ఏకీకృతం చేశారు.